క్లుప్తంగా

వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఖమ్మంగాంధీచౌక్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని త్రీటౌన్‌లో ఉన్న వర్తక సంఘం భవనంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ యశోద హైటెక్ ఆసుపత్రి వైద్యులు కీర్తి పాలడుగు, డాక్టర్ చైతన్య, లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బి.శ్రీనివాసరావు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరాం, మల్లిఖార్జున్, విశ్వేశ్వరరావు, దుర్గానాగేశ్వరరావు, గోవిందరావు, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ..



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో నగరంలో ఆదివారం నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేఐహెచ్ జిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ మాట్లాడుతూ.. మానవసేవలోనే మాధవ సేవ దాగుందని, ప్రతీ ఒక్కరు పౌరులసేవకు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నస్రీన్, హజిరా, సుమయ్య, సీమ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని దానవాయిగూడెం సబ్ స్టేషన్ 11 కేవీ సారథినగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సారథినగర్, రామాలయం వీధి, సాయిబాబా టెంపుల్, బీరప్ప టెంపుల్, పద్మావతి నగర్, వెంకటేశ్వర నగర్, జూబ్లీస్కూల్, జూబ్లీపుర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా బురహాన్‌పురం సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ రామాలయం, మామిళ్లగూడెం ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మామిళ్లగూడెం, ఎల్ఐజీ, బుర్హాన్‌పురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారం గ్రామానికి చెందిన కాటం వెంకటలక్ష్మికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు మహేశ్వర నాగేశ్వరరావు, ఎరదేశి నరసింహారావు, మైముద్, ఆకుల బ్రహ్మం, బీరెడ్డి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పుష్ప 2
వినోద	ముఫాసా
సాయిరాం	మార్కో
ఆదిత్య	పుష్ప 2
శ్రీనివాస	మార్క్స్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	34		20
బెండకాయ	38	పాలకూర	3
పచ్చిమిర్చి	44		20
కాకర	48	చుక్కకూర	3
బీర	48		20
దొండ	64	తోటకూర	3
పొట్లకాయ	34		20
చిక్కుడు	48	గోంగూర	4
గోరుచిక్కుడు	54		20
క్యాబేజీ	24	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	50		40
క్యారెట్	48	పుదీన	1
బీట్‌రూట్	48		25
క్యాప్సికం	64	-ఖమ్మం వ్యవసాయం	

సిబ్బంది లేక ఇబ్బంది..!

పెద్దాస్పత్రిలో వేధిస్తున్న సిబ్బంది కొరత

- వైద్య సేవలపై ప్రభావం
- పేషంట్ కేర్ సిబ్బందితో అదనపు పనులు
- సెక్యూరిటీ కల్పించడంలోనూ వైఫల్యం



ఓపీ చిట్టీ ఇచ్చే విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సిబ్బంది కొరత వేధిస్తోంది. ప్రధానంగా కిందిస్థాయి సిబ్బంది సరిపోకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చాలా ఏళ్లుగా భర్తీ లేకపోవడంతో పేషంట్ కేర్ సిబ్బందితో అదనపు పనులు చేయిస్తున్నారు. దీంతో రోగులకు అందించే వైద్య సేవల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం పెద్దాస్పత్రి 500లకు పైబడి పడకలు ఉండడంతో ఉమ్మడి జిల్లా నుండే కాకుండా సరిహద్దు జిల్లాల నుంచి కూడా రోగులు వస్తున్నారు. ఈనేపథ్యాన ఆస్పత్రిలో ఓ ఏజెన్సీ ద్వారా పేషంట్ కేర్ ఉద్యోగులను భర్తీ చేశారు. వారిని వివిధ రకాల సేవలకు కోసం వినియోగిస్తున్నారు. అయితే ఆస్పత్రిలో పారామెడికల్ సిబ్బంది కొరతతో చాన్నాళ్లుగా కొందరు పేషంట్‌కేర్ సిబ్బందిని వినియోగిస్తున్నారు.

సేవలకు 56 మంది..

పారామెడికల్ సిబ్బంది, ఇతర సాధారణ సేవలకు సరిపోను సిబ్బంది లేకపోవడంతో పేషంట్ కేర్ సిబ్బందిని కేటాయించారు. పెద్దాస్పత్రిలో వివిధ సేవల కోసం పేషంట్ కేర్, సెక్యూరిటీ, స్వీపర్ వ్యవస్థ కింద మొత్తం 259 మంది పనిచేస్తున్నారు. అయితే వీటి నిర్వహణను ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించగా వారే జీతాలు చెల్లిస్తున్నారు. ఈక్రమంలో సిబ్బంది కొరత కారణంగా ఓపీ చిట్టీల విభాగం, సెంట్రల్ ల్యాబ్, ఐసీటీసీ ల్యాబ్, డీఈఓలు, టీహబ్, ఆపరేషన్ థియేటర్, స్కానింగ్, ఈసీజీ తదితర సేవల్లో వీరిలో నుంచి మొత్తం 56 మందిని వివిధ సేవలకు కేటాయించారు. అయితే వారు ఆయా పోస్టుల్లో పాతుకుపోవడంతో రోగులకు సహకారం అందించే వారు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాప్రతినిధులతో పైరవీలు..

అసలు పేషంట్ కేర్ సిబ్బంది చేయాల్సిన విధుల్లో రోగులకు మందులు అందించడం, బాత్రూం, టిస్టులు, స్కానింగ్‌లకు వీల్‌చైర్‌లో తీసుకెళ్తూ సహాయకారిగా ఉంటారు. అయితే రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్‌కుమార్ సగం మందిని వారి వారి పోస్టులకు వెళ్లిపోవాలని ఆదేశాలు ఇచ్చారు. కాగా చాలాఏళ్లుగా వారు ఆయా పోస్టుల్లో పాతుకుపోవడంతో వెళ్లడానికి విముఖత చూపిస్తున్నారు. అవసరమైతే ప్రజాప్రతినిధుల నుంచి సూపరింటెండెంట్‌కు ఫోన్లు చేయిస్తూ.. ఆదేశాలు నిలిపివేసే ప్రయత్నం చేస్తున్నారు.

ఆస్పత్రి భద్రతపై ప్రభావం

పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందిని ఆస్పత్రిలో ఇతర సేవలకు వినియోగిస్తుండడంతో ఆస్పత్రి భద్రతపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. మొత్తం 56 మందిని వివిధ సేవలకు కేటాయించగా.. అందులో పేషంట్ కేర్‌తో పాటు సెక్యూరిటీ ఉండడంతో ఆస్పత్రిలో భద్రత కరువైంది. రోగులతో వచ్చే సహాయకులు ఆస్పత్రి సిబ్బందిపై తరచూ దురుసుగా ప్రవర్తిస్తున్నారు. వారికి సమాధానం సరిగా చెప్పకపోయినా, వైద్య సేవల్లో అలసత్వం ప్రదర్శించినా వెంటనే వైద్యులు, సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. సరిపోను సెక్యూరిటీ వ్యవస్థ లేకపోవడంతో వారిని కట్టడిచేయడం సాధ్యం కావట్లేదు. దీనికి తోడు రోగులకు సహకారం అందించే వారు కూడా కరువయ్యారు. పేషంట్ కేర్ ఉద్యోగులను ఇతర సేవలకు ఎక్కువ మందిని కేటాయించటంతో ఇన్ పేషంట్ బాధితులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

సేవలు అందేలా చూస్తాం..

కిందిస్థాయి సిబ్బంది కొరత మూలంగా చాలా ఏళ్లుగా పేషంట్ కేర్, సెక్యూరిటీని వివిధ విభాగాల్లో వైద్య సేవలకు వినియోగించాల్సి వస్తోంది. త్వరలో కిందిస్థాయి పోస్టులు భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అప్పటి వరకు కొంతమేర వారి సేవలు వినియోగించుకోవాల్సి ఉంటుంది. అయితే కేటాయించిన వారిలో కొంత మందిని వారివారి పోస్టులకు పంపిస్తాం. ఆస్పత్రి భద్రత విషయంలో ఇబ్బంది లేకుండా చూడడంతో పాటు ఇన్‌పేషంట్ రోగులకూ సక్రమంగా సేవలు అందేలా చూస్తాం

– ఎల్.కిరణ్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్

చైతన్యం కల్పించడానికే ముగ్గుల పోటీలు



ఖమ్మంఅర్బన్: బహుమతులు అందజేస్తున్న మేయర్



ఖమ్మంరూరల్: పోటీల్లో పాల్గొన్న మహిళలు

ఖమ్మంఅర్బన్: మహిళల్లో చైతన్యం కల్పించడానికి ముగ్గులు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందించడం అభినందనీయమని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్, లక్ష్మి శ్రీనివాస జ్యూయలరీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమా సతీష్, జ్యూయలరీ అధినేత శ్రీనివాస్, నల్లమల రంజిత్, సరిపూడి గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని సాయిగణేష్‌నగర్‌లో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోట్ల శ్రీనివాసరావు, బైరెడ్డి నరేందర్‌రెడ్డి, అల్లం స్రవంతి, పెసర ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, నరేందర్ చౌదరి, జీవన్‌రెడ్డి, ఏ. అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తుందని, నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం సుందరయ్య భవనంలో పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా నిత్యం మతల మధ్య చిచ్చు పెట్టే పనిలో ఉందన్నారు. దీంతో మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బీజేపీ నేతలు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు ఎంఏ.జబ్బర్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, మీరాసాహెబ్, భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, పి.నాగసులోచన, వజినేపల్లి శ్రీనువాసురావు, ఉపేంద్ర, నాగులు మీరా, యాకయ్య, రమేష్ పాల్గొన్నారు.

కేజీబీవీల్లో కుంటుపడుతున్న బోధన



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: కేజీబీవీ పాఠశాలలో విద్యను బోధించే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెతో కేజీబీవీల్లో విద్య బోధన కుంటుపడిందని ఏఐఎస్ఎఫ్ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొంటే కేజీబీవీల్లో విద్యార్థులకు తరగతులు బోధన ఆగిపోయాయన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు చదివే విద్యా సంస్థల్లో సమస్యలను పరిష్కరించి, వారికి మెరుగైన నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి తరగతులు జరిగేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్, వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, రవి, గణేష్, సాయి, నాగరాజు, గోపి పాల్గొన్నారు.

గురుకులాలకు భవనాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న మస్తాన్

రఘునాథపాలెం: అద్దె భవనాలతో కొనసాగుతున్న హాస్టళ్లను, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు సమకూర్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చెరువుమాదారం గురుకులాన్ని సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా దొడ్డు బియ్యాన్ని పాలిష్ చేసి గురుకులాలకు సరఫరా చేస్తున్నారని అలాగే నాసిరకం సరుకులు వాడటంతో విద్యార్థులు ఫుడ్ పాయిజన్లతో అస్వస్థతకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరిస్తుందని, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు విద్యారంగంలో మౌలిక వసతులను కూడా కల్పించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో అస్వస్థతకు గురై మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ.50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించని పక్షంలో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.

రామయ్య సేవలు మరువలేనివి



రామయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హేమంతరావు

ఖమ్మంరూరల్: పేదల అభ్యున్నతికి తోట రామయ్య చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం. హేమంతరావు అన్నారు. మండలంలోని చింతపల్లికి చెందిన సీపీఐ నాయకుడు రామయ్య వర్ధంతి సభ ఆదివారం నిర్వహించగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి దండి. సురేష్, మిడకంటి చినవెంకటరెడ్డి, నాయకులు ఎండీ. మౌలానా, శ్రీనివాసరావు, రాంమూర్తి, తాటి వెంకటేశ్వర్లు, శంకరయ్య, పగిళ్ల వీరభద్రం, పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు



మాట్లాడుతున్న పుల్లయ్య

నేలకొండపల్లి: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రాజేశ్వరపురం మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య అన్నారు. మండలంలోని రాజేశ్వరపురం పంచాయతీలో సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. దండా సతీష్, పగిళ్ల పృథ్వీ, రవి, బీసు వీరయ్య, దండా నరసింహారావు, సొందు, వీరయ్య, వీరబాబు, కనకయ్య, దండా నవీన్, దండా జనార్దన్, యడవల్లి హనుమంతు, వెంకన్న, పిచ్చయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న మల్లేష్

ఖమ్మంఅర్బన్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ అన్నారు. ఆదివారం నగరంలోని కొత్తగూడెం సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, రైతులకు రుణమాఫీ సక్రమంగా జరగలేదన్నారు. అర్హులైన ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో శ్మశానవాటికకు నాలుగున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించారని అక్కడ మౌలిక వసతులు కల్పించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. వెంకటేశ్వర్లు, రావుల హన్మంతరావు, ప్రతానపు రామనాథం, బుడిగె వెంకన్న, మత్స్యసొసైటీ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, రావుల సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

ఇంజక్షన్ మిషన్లు వితరణ



మిషన్‌ను అందజేస్తున్న బారవి

ఖమ్మంవైద్యవిభాగం: తలసేమియా చిన్నారులకు ఐరెన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లను అందిస్తామని ఓలివ్ క్రిప్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గాదె బారవి తెలిపారు. నగరంలోని రితన్య ఆస్పత్రిలో గల సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా డేకేర్ సెంటర్‌ను ఆదివారం బారవి సందర్శించారు. ఈ సందర్భంగా ఒక మిషన్‌ను అందించారు. చిన్నారులు రక్తం ఎక్కించుకున్న తర్వాత వారి శరీరంలో పెరిగే ఐరన్‌ను తొలగించేందుకు మాత్రల కన్నా ఇంజక్షన్లు వినియోగించడం ఉత్తమమని వైద్యులు సూచించడంతో పది మిషన్లు తన కంపెనీ ద్వారా అందిస్తామని బారవి ముందుకు వచ్చి సంస్థ బాధ్యులకు హామీనిచ్చారు. సెంటర్‌లో చిన్నారులను కలిసి వారితో ముచ్చటించి వైద్యుల సలహాలు పాటించాలని సూచించారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచంద్ర మాట్లాడుతూ.. వైద్యులు సూచనలతో తమ సంస్థ ఆధ్వర్యంలో ఒక్కో చిన్నారికి ఒక్కో మిషన్ ఏర్పాటు చేసేందుకు సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.పావని, పి.అనిత, పి.ఉదయ్ భాస్కర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా తాత మధుసూదన్ బాధ్యతలు స్వీకరించి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం బాలింతలకు, ఎన్ఎస్పీ క్యాంపులోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు బలుసు మురళీకృష్ణ, షారుక్ అర్ఫత్, సద్దాం, యూత్ విభాగం సభ్యులు మునఫ్, గుత్తా ప్రణయ్, కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, పసునూటి సురేష్, కంచర్ల సాయికుమార్, అభినవ్, నాని, గోపీనాథ్, విష్ణు, భరత్ చౌదరి, మనోజ్, ప్రజ్ఞాపూరం గణేష్, అయుబ్, ఛాయా, రాజు, శ్రీధర్, సన్నీ, అజిత్, చాణిక్య, గోపి, సోహెల్, హిమాం, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ



అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమార్తె

నేలకొండపల్లి: తండ్రికి తలకొరివి కూతురు పెట్టిన ఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. మండలకేంద్రానికి చెందిన చట్టు ధనమూర్తి ఆదివారం మృతి చెందగా మృతుడికు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉండటంతో పెద్ద కుమార్తె కుమారి తలకొరివి పెట్టింది. అంత్యక్రియలు నిర్వహించారు.

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక గ్రామానికి చెందిన పెనుగొండ విజయ్ అనారోగ్యంతో మృతి చెందగా విజయ్‌కు కుమారులు లేకపోవడంతో అతని కుమార్తె అంత్యక్రియలు నిర్వహించి తలకొరివి పెట్టింది. ఈ మేరకు విజయ్ మిత్రుడు చిమ్మపుడి గ్రామానికి చెందిన నిరంజన్ విజయ్ దహన సంస్కారానికి రూ.25 వేలు అందించారు.

బదిలీ అధికారులకు సన్మానం

నేలకొండపల్లి: ఇటీవల బదిలీపై వెళ్లిన కూసుమంచి ఏడీఏ విజయచంద్ర, ఏవోలు నారాయణరావు, అరుణకుమారిలను ఆదివారం స్థానిక రైతువేదికలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత, ఏఓ రాధ, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తీరణాధికారులు అవినాష్, అరవింద్, శశిరేఖ, శిరీష, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

నివాళి



సంతాప సభలో మాట్లాడుతున్న కృష్ణయ్య

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల మృతి చెందిన బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు, తెలంగాణ రిటైర్డు ఎంప్లాయిస్ నగర యూనియన్ అధ్యక్షుడు మారంరాజు రాధాకృష్ణారావు సతీమణి లక్ష్మి మృతికి బ్రాహ్మణ సంఘంతోపాటు పురోహిత సంఘం, జిల్లా సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ సంఘాలు సంతాపం తెలిపాయి. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన సంతాప సభలో తెలంగాణ రిటైర్డు ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు కల్యాణం కృష్ణయ్య మాట్లాడారు. నాయకులు మాటూరి లక్ష్మినారాయణ, హరీష్, శ్రీకాంత్, భైరవబట్ల రామకృష్ణ, వాసు, వల్లూరి సత్యనారాయణ, లక్ష్మినారాయణ, రాజు రాధాకృష్ణారావు, శ్రీధర్, లక్ష్మినర్సింహారావు, రంగారావు, చంద్రశేఖర్, సుబ్బయ్య, వేణు, హనుమంతరావు, కృష్ణమూర్తి, రమేష్, బసవారావు, సురేష్‌శర్మ, జనార్దన్‌రావు, విజయలక్ష్మి, వరలక్ష్మి, పార్వతి, కిరణ్మయి, శేషగిరిరావు పాల్గొన్నారు.

వెంగళరావు ఎన్నికపై హర్షం

నేలకొండపల్లి: టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని అమ్మగూడెం పాఠశాల హెచ్ఎం టి.వెంగళరావు ఎన్నికపై హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను మండలంలోని సంఘం బాధ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

'హిందూ శంఖారావం'కు తరలిన నాయకులు



శంఖారావ సభలో బీజేపీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఏపీలోని విజయవాడ గన్నవరంలో జరిగిన హిందూ శంఖారావ సభకు ఖమ్మంనగరం నుంచి బీజేపీ నాయకులు ఆదివారం వెళ్లారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్, పసుమర్తి సంతోష్, గుర్రాల నాగేందర్, వీరబోయిన పార్వతి, గంటి మేఘన వెళ్లిన వారిలో ఉన్నారు.

ఆత్మీయ అ'పూర్వ' సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గురువులు, విద్యార్థులు

కామేపల్లి: మండలంలోని ఎంజేపల్లి హైస్కూల్‌లో 1993–94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. అప్పటి గురువులు జానకీరాములు, శర్మ, కృష్టాఫర్, రామారావు, మధుసూదన్‌లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగుబండి మనోహర్‌బాబు, మల్లిఖార్జున్‌రావు, లింగం శ్రీనివాసరావు, కోలా లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ పెన్షనర్లు..

ఖమ్మంమయూరిసెంటర్: బీఎస్ఎన్ఎల్/డీవోటీ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక మంచికంటి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సంపత్ అన్నారు. జి.సాంబశివరావు, బాబు, బీఆర్ వీరస్వామి, రామచంద్రుడు, గోపాలరావు, తిరుమలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.